# వ్యక్తిత్వ నిర్మాణం



బయ్యారపు చినమల్లేశ్వరరావు

# పున: ప్రతిష్ఠ చేసుకుందాం!

పునర్నిర్మాణ భారతానికి - పున: ప్రతిష్ఠ చేసుకుందాం రండి
పూజ్యభావాల పూర్వ వైభవానికి పునరుజ్జీవం పోసుకుందాం రారండి!
మనకీర్తుల ఘనకీర్తులతో మరోకావ్యం రాసుకుందాం! లేవండి
మనవారు ప్రపంచాన ఎక్కడున్నా వారసత్వం పంచుకుందాం!
పౌరసత్వం నిలుపుకుందాం
జవసత్వం నింపుకుందాం జాతితత్వం పెంచుకుందాం
సాంకేతిక, సామాజిక విప్లవాల వేగంలో
స్వార్థపూరిత రాజకీయ తంత్రాల రాగంలో
విలువలు లేని  మొండితెర వెనుక విభాగంలో
కొందరి 'గోల్స్' కోసం 'రూల్స్' 'వీల్స్' లా మారిన సందర్భములో
యావద్దేశంలో ఎన్నో మార్పులు వచ్చిన సందర్భములో
సమాజంలో ఎన్నో క్రొత్త కూర్పులు చేర్పులు వచ్చాయి - కుర్చీలు మారాయి
చేతలు మారాయి, చేతులు మారాయి, నీతులూ మారాయి.
ఎందరెందరో, ఎక్కడికెక్కడికో, వేరేవేరే కారణాలతో
మనవారు ప్రపంచం నలుమూలలకు చేరిపోయారు
వేరే దారుల్లో దూరిపోయారు
ఎన్నో విధాలుగా మారిపోయారు, పారిపోయారు
ప్రపంచీకరణతో ప్రాథమిక ఉనికినే కోల్పోయారు
మళ్లీ అలాంటి మనవారినందరిని ఒక తాటి మీదకు తెద్దాం
మూటముల్లె సరిచేసి ఒక మాట మీదకు వద్దాం
ఒక బాట మీద నడిచేలా చేద్దాం - భవిష్యత్తు బాగా గడిచేలా చేద్దాం
కుగ్రామంగా మారిన ఈ ప్రపంచంలో
మనస్వగ్రామాన్ని సదా గుర్తుంచుకుందాం
మన స్వజనంతో యథాతథంగా మాట్లాడుకుందాం
సాగర సంగమంలాంటి ఉమ్మడి కుటుంబాలు
స్వార్థ సౌకర్యాల కోసం అమ్ముడుపోయి
ఎవరి మగ్గానికి వారే సేనాపతి అయిపోయి

# గెలుపుకోసం నడిచిపో!

ఓడి పోయినందుకు నేను బాధపడను
ఒట్టి పోనందుకు సంతోషిస్తాను
ఓడి పొమ్మని చెప్పడం - నా ఉద్దేశ్యం కాదు
ఒట్టి పోగూడదు అనేదే - నా సిద్ధాంతం
నా దృష్టిలో ఓటమి అన్నది లేనేలేదు
ఉన్నవల్లా కేవలం విజయాలే!
ఏవైతే ఓటములు అనుకుంటున్నామో
అవన్నీ విజయములో రెస్టు ఏరియాల్లాంటివే!
వాటిని రష్టు బట్టిస్తే మనిషి భ్రష్టు అయిపోతాడు
పట్టుదలతో ముందుకు సాగితే బెస్టు అయ్యి తీరుతాడు
ఓటములు అనేవి విజయానికి ముందు వచ్చే
పరిణామాలు, ప్రక్రియలు, ప్రతిబింబాలు మాత్రమే!
వాటిని అలాగే తీసుకోవాలి గాని జడిసిపోకూడదు!
అంటే, ప్రతి విజయానికి ముందు ఇలాంటి
ప్రక్రియలు ఉండాలన్నది నా ఉద్దేశ్యం కాదు
అలా ఉన్నా గాని - ఎలా ఉన్నా గాని, డీలా పడకుండా
ముందుకు సాగాలన్నదే నా సిద్ధాంతం
అందుకే, మనమెప్పుడూ ప్రయత్నాన్ని కొనసాగిస్తూనే ఉండాలి
మనం 'ఓటమి' అనుకునే దానికి అనేక కారణాలు
వాటి వెనుక ఉండవచ్చు అనేక దారుణాలు
వాటిని లెక్క చేయకూడదు - తొక్కుకుంటూ పోవాలి!
తోసుకుంటూ పోవాలి - ముక్కుతూ మూల్గుతూ కూర్చో కూడదు

## సాధన

ఎంత మరుపు? ఎంత మరుపు? చేసినపనే!

కొన్నాళ్ళపాటు చేయకపోయేసరికి

ఎంతమార్పు? ఎంతమార్పు? అందుకే, ఏ పనినైనా

నిరంతరం నువ్వుచెయ్యి - నిరంతరం చేస్తేనే - నిత్య నూతనం

నూతనంగా ఉంటేనే చేతనం, చేతనం ఉంటేనే వేతనం

కాబట్టి ఉండవచ్చు ఎంతైనా వేదన

కానీ మర్చిపోకుసుమా! కొనసాగించడం

నీ కార్యక్రమాల సాధన

## సహనం

నా ఇష్టానికి నష్టం కలిగితే - కొంతవరకు సహించగలను

అది నా ఒక్కడి సమస్య కాబట్టి!

కానీ - నా 'కష్టమ్' కి

నష్టం కలిగితే ఏ మాత్రం సహించను - అది జాతీయ సమస్య కాబట్టి!

## మంచిపని

ఎదుటివారి అదృష్టానికి
ఏడడవడం - నీచమైనపని
నీ దురదృష్టానికి నువ్వు
ఏడ్చుకోవడం - ఒక మోస్తరుపని
దురదృష్టాన్ని అదృష్టంగా
మార్చుకోవడానికి శ్రమించడం - మంచిపని

## కండకావరం

వ్యక్తి కావచ్చు, దేశం కావచ్చు
ఒకడు మరొకడిపై కారణం లేకుండా
రణం ప్రకటించాడంటే
అది దారుణమే కాదు
కండకావరం కూడా

## కాలం - జీవితం

కాలం - జీవితాన్ని ఎంత గొప్పగా ఆవిష్కరిస్తుంది
కాలం - సన్నివేశాన్ని ఎంత గొప్పగా పరిష్కరిస్తుంది
ఆరుగాలాల కాలాన్ని - ఏడు అడుగులతో పడవేసింది
నూరేళ్ళ జీవితకాలాన్ని - మూడు ముళ్ళతో ముడి వేసింది
కాలచక్ర భ్రమణములో - వంశాంకురాలను రమణీయం చేసింది
కాల్పనిక జగత్తులో - కష్టసుఖాలను కమనీయం చేసింది
బంధాల అందాల మాధుర్యాన్ని - అనిర్వచనీయ మహిమాన్వితం చేసింది
సంసార సంస్కారాన్ని - జీవనసార నమస్కారాన్ని చేసింది
సాంప్రదాయ ఒరవడిని - ఒక సాంస్కృతిక పరవడిని చేసింది
భారతం అనవరతం - ఒక ప్రాపంచిక సర్వవ్రతం చేసింది
కాలం ఎంత జాలం చేసింది!
ప్రతి దానికి తన్ను తానే మూలం చేసింది
మూల మూలలకు ఆ మూలాన్ని ఆలవాలం చేసింది
అమూల్య ఫలం చేసింది అపురూప బలం చేసింది
ఆరుఋతువుల కాలాన్ని - ఆరు క్రతువులు చేసింది
నూరువత్సరాల కాలాన్ని - నిత్యనూతనం చేసింది
నవ్యచేతనం చేసి - దివ్య కేతనం ఎగుర వేసింది

## (ఫాల్స్) ప్రిస్టేజి

చెప్పిన పని సరిగ్గా చేయకపోవడం
చెప్పిన సమయానికి సరిగ్గా రాకపోవడం
అది ఇండియన్ పంక్చువాలిటి కాదు మరి?!

## జాగ్రత్త

రోజుకో పూట, దండిగాలేని తిండి - తిండి
రోజంతా ఎండలో ఉండి - ఉండి
రోజు కోలా దేహం ఎండి - ఎండి
రోజురోజుకి గుండె మండి - మండి
ఎండుకట్టెలా మారినవాడు అగ్గిపుల్ల వేయకనే
వెలగ్గలడు జాగ్రత్త!

## ఓ ఇందిరమ్మ ఇల్లు

ప్రభుత్వం వారిచ్చిన అరవైగజాల ఇల్లు - జాగా
ప్రతినిత్యం అలికి ముగ్గులు పెట్టి - అందంగా ఉంచుతుంది ఆమె బాగా
సూర్యోదయానికి ముందుగానే లేస్తుంది
సకాలానికి పనులన్ని పూర్తి చేస్తుంది
ఇల్లాలుగా ఇంటి బాధ్యతంతా వినయంగా మోస్తుంది
ఇంటిల్లిపాదికి ఏమేమి కావాలో చూస్తుంది
ఇరుగుపొరుగులకు సహాయ సహకారిగా ఉంటుంది
సమాజావసరాలలో సామరస్యంగా సాగుతుంది
సహజ సామాన్య భారతీయ వనితగా జీవిస్తుంది
సంప్రదాయపద్ధతినే సదా అనుసరిస్తుంది
ఆమెకు లేకపోవచ్చు ఖరీదైన దుస్తులు
కనిపించనీయదు బయటకు మెడలోని పుస్తెలు

## విశిష్ట ప్రయోగాలు చెయ్యి!

ప్రయోగం సఫలమైతే కావచ్చు అది గెలుపు
విఫలమైతే అది తేవచ్చు అలుపు
అలుపు సహజంగానే కావచ్చు పులుపు
అయితే గెలుపు ఎప్పుడూ కాకూడదు బలుపు
గెలుపు - అలుపు ఏదైనా గానీ
ప్రతీది - ఒక మలుపు - ఒక మేలు కొలుపు
అందుకే, గెలిచినప్పుడు పొంగిపోతే పొంగిపో
గెలవనప్పుడు క్రుంగిపోకు - వంగిపోకు, లొంగిపోకు
నీ లక్ష్యాన్ని మర్చిపోకు - నీ అన్వేషణను విడిచిపోకు
ప్రపంచంలో 'ఫలానాదే' గొప్ప అనేది లేదు
రెంటిమధ్యనున్న వ్యత్యాసమే మరో దాన్ని చేస్తుంది గొప్ప
'గొప్ప' అనేది కేవలం ఆ రెంటి పోలికే తప్ప
ఏదీ ఈ ప్రపంచానికి ఏకైక ఏలిక కాదు
నిజమైన ఏలిక ఏది? అంటే! ఆ రెంటి కలియికే!
ఎందుకంటే ప్రపంచంలో ప్రతిరెండు పరస్పర ఆధారాలు
వాటి నిష్పత్తిలో తేడా వస్తే వాటికవే అవరోధాలు
ఒక పగలు - ఒక రాత్రి కలిస్తేనే ఒకరోజు
పగలు ఒక గొప్ప అయితే - దానికి ఆధారం రాత్రి
రాత్రి ఒక గొప్ప అయితే - దానికి ఆధారం పగలు
అలాగే, మంచి-చెడ్డా, ఆడా-మగ, పేద - గొప్ప
ఇలా ఎన్నో ఎన్నో ఎన్నెన్నో!
ఆయా పరిణామాలేవీ శాశ్వతాలు కావు
అలాగని అశాశ్వతాలు కావు
ఆయాకాలంలోని పరివర్తనాలు - నిత్యనూతన ఆవర్తనాలు
అందుకే, ఆయాపరివర్తనాల ఆవర్తనాల మధ్య
మనిషికి దొరికిన ఏ చిన్న అవకాశాన్ని కూడా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Vyaktitva+Nirmanam**

* * *